# భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింప చేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు .


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 19 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5




# ఈత...? జర జాగ్రత్త..!

- ఉత్సాహం చాటున పొంచి ఉన్న ప్రమాదం
- చిన్నారులు, యువకులకు అవగాహన తప్పనిసరి!
- అలర్ట్ గా ఉండాలని పోలీస్ శాఖ సూచన

2లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, కెనాల్, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం. చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు సరదా కోసం ఇంకొందరు ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళ్తుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు.



# వాగుపై వంతెన... నిర్మించరా సారూ..!

- ప్రజల సొంత డబ్బుతో దారి తయారి
- వానాకాలం గోడ్డు గోదాకు తీవ్రమైన ఇబ్బందికి గురి.!

**టేకులపల్లి,ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** మండలంలోని కిష్టారం గ్రామంలో ముర్రేడు వాగు దాటడం కోసం గ్రామ ప్రజలు తమ సొంత డబ్బుతో జెసిపిని ఏర్పాటుచేసి వాగులో ఉన్నటువంటి రాళ్లను పక్కకు నెట్టించి దారి తయారు చేయించుకుంటున్నారు కానీ వాన కాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు. ఒకరి చెప్పడం కంటే మనం, మన దారి మనమే సక్కపెట్టుకోవడం మంచిదని గ్రామ ప్రజలు రహదారి ఇబ్బందిని తాత్కారికంగా తీర్చుకుంటున్నారు. ఎన్నో ఏళ్లగా ఈ తీరువైన ఇబ్బందులు గురవుతున్న అధికారులు గాని ప్రజాప్రతినిధిగాను పట్టించుకోవట్లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ముర్రేడు వాగుపై బ్రిడ్జి నిర్మించి గ్రామ ప్రజలకు ముర్రేడు వాగును దాటే ఇబ్బంది లేకుండా చేయాలని వారు కోరుకుంటున్నారు. వాగు యువతల నుండి అవతల దాటడానికి గొడ్డు గోదా చాలా ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇలా రోజు వాగు దాటడం కంటే పెద్ద ఎవరెస్టు ఎక్కినంత పనవుతుందని వారు తెలుపుతున్నారు. వంతేనా నిర్మాంచి పేద గిరిజన ప్రజల వంతెన సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

- మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం
- నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం , ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం

మిగతా 2 లో...

# ఎండుగంజాయి పట్టివేత

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి



(ఫైల్ ఫోటో)

**భద్రాచలం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** వాహన తనిఖీల్లో ఎండుగంజాయి పట్టుకున్న సంఘటన శుక్రవారం పట్టణంలోని నెల్లిపాక రోడ్డు ఇసుక రీచ్ వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బ్రిజేష్ చింతూరు అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి మధ్యప్రదేశ్లోని విదిశాకు ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా వాహన తనిఖీల్లో నెల్లిపాక ఇసుక రీచ్ వద్ద పట్టుబడ్డారు. ఈ తనిఖీల్లో ఒక సెల్ఫోన్, ద్విచక్రవాహనంతో పాటు 7.63 కిలోల ఎండుగంజాయి పట్టుకున్నామని తెలిపారు. మరో కేసులో బూర్గంపహడ్ కు చెందిన

మిగతా 2 లో...

## ఎండుగంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

గుండె రాజేష్, రేపాకుల సంతోష్లు ద్విచక్రవాహనంపై 10 లీటర్ల నాటుసారా సారపాక కు తరలిస్తుండగా పట్టుబడ్డారు. రెండు ద్విచక్రవాహనాలు, 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వీరిని భద్రాచలం పోలీస్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది కరీం, సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, ఉపేందర్లు పాల్గొన్నారు.

**భద్రాచలంలో...**

పట్టణంలోని కొర్రాజుల గుట్ట, రెవెన్యూకాలనీ, జగదీష్కాలనీ, సుభాష్నగర్, ఏఎంసీ కాలనీ, చర్ల రోడ్డు ప్రాంతాల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్కోఫ్ఫోర్స్ ఎస్సై గౌతమ్, సిబ్బంది రామకృష్ణ గౌడ్, గురవయ్య, సుమంత్, శ్రావణి పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

(మొదటి పేజీ తరువాయి...)

నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రరంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన సబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు భవనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు అంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

**అశ్వారావుపేట ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** అధిక మొత్తంలో గంజాయి తరలిస్తున్న లారీని ఉమ్మడి ఖమ్మం జిల్లా నార్కోటెక్ పోలీసులు శుక్రవారం అశ్వారావుపేట సరిహద్దు చెక్పోస్ట్ వద్ద పట్టుకున్నారు. స్థానిక పోలీసులతో కలిసి నార్కోటెక్ పోలీసులు విశ్వాసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా ఆంధ్ర ప్రదేశ్ వైపు నుండి వస్తున్న లారీని జంగారెడ్డిగూడెం రోడ్ లోని సాయిబాబా మందిరం వద్ద తనిఖీ చేశారు. భారీ స్థాయిలో గంజాయి ఉన్నట్లు సమాచారం. ఇదే విషయమై ఎస్సై యయాతి రాజు వివరాలు అడగగా కేసు దర్యాప్తులో ఉందని జిల్లా ఉన్నతాధికారులు పూర్తి వివరాలను వెల్లడిస్తారని తెలిపారు.

# ఈత... జర జాగ్రత్త!



**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, కెనాల్, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం. చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు సరదా కోసం ఇంకొందరు ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళ్తుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా సరదా అవుతుంది. వేసవికాలంలో సరదా కోసం ఈతకు వెళ్లడంతో తల్లిదండ్రులకు గుండె కోతగా మారుతుంది. ఈ వేసవి కాలంలోనే పదుల సంఖ్యలో చిన్నారులు, యువత సరదాగా ఈత కోసం వెళ్లి నదులు, చెరువులు, కెనాల్, బావుల్లో జలసమాధి అవుతున్న ఘటనలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలకంటే అధికంగా నమోదు కావడం, వేసవి సెలవులు రావడంతో సేద తీరేందుకు యువత, చిన్నారులు నది తీర ప్రాంతాలు, చెరువులు, కెనాల్, బావుల వైపు ఈత కోసం వెళ్తుంటారు. ఈతకు వెళ్లే వారందరికీ తాము వెళ్లే జలాశయం, వాగులు, వంకలు, కెనాల్, చెరువులు, కాలువలలో ఉండే బండరాళ్లు లోతైన నూతులు తెలియకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక తల్లిదండ్రులకు నీటిగా గండాలు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

### క్షణకాలంలో ..

ఈత విషయంలో క్షణకాలంలో ప్రాణాలు కోల్పోతుంటారు. చాలా ప్రమాదాల్లో బాధితుడి ప్రాణాలు కాపాడడానికి కొంత సమయం ఉంటుంది. దీనిని వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. కానీ నీటిలో మునిగిపోతున్న వారికి ఈ అవకాశం లేదు. నీటిలో మునిగిన వ్యక్తి 2, 3 నిమిషాల కంటే ఎక్కువ సేపు గాలి పీల్చుకోకుండా ఉండలేడు. ఈలోపు ప్రాణాలు కాపాడుకునేందుకు మూడుసార్లు పైకి లేస్తాడని ఇలా జరిగే సమయంలోనే ఎవరైనా గుర్తించి కాపాడితే బయటపడతాడని ఆ తర్వాత బయటకు తీసిన ప్రాణాలు మిగిలే అవకాశాలు తక్కువని వైద్యులు చెబుతున్నారు.

### అప్రమత్తత అవసరం ..

వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం నుండి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గరలోని చెరువులు, వాగులు, వంకలు, కెనాల్, బావుల వద్దకు ఈతకు వెళ్తుంటారు. వీరిలో చాలామంది వారికి ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో.. ఏమీ కాదన్నా ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా వేసి ఉంచాలి.ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబ్ లు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్ లు దరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించవద్దు.

### ఈత సరదా విషాదం కాకూడదు

**ఎన్. చంద్రభాను, డిఎస్పి, ఇల్లందు**



వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకూడదు. పిల్లలు ఎండ వేడి నుండి సేద తీరేందుకు ఈత కొరకు జలా శయాలు, చెరువులు, కాలువ లు, కుంటలు, కెనాల్, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదాలను గుర్తించి తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఒకరికి ఈత రాకపోయిన వారు నీటిలో మునిగిపోతుంటే మిగిలిన వారు సైతం నీటిలోకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈతరాని వారు తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలి. ఏది ఏమైనా వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించడం తప్పనిసరి.

### జాగ్రత్తలు ఇలా...

నిపుణులైనా శిక్షకుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్పించాలి. చిన్నారులను స్విమ్మింగ్ పూల్ వద్ద ఒంటరిగా వదిలి ఉండకూడదు. సేఫ్టీ రింగ్స్, రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్ళరాదు. వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు. పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది. సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచిది. పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడుమూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు. నడుము లోతు నీరు ఉండి ప్రవాహం లేని చోట మాత్రమే నేర్చుకోవాలి. ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

## మైనారిటీల హక్కులకు ముప్పు

- **ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుంది... షేక్. వలీపాషా ముస్లిం కమిటీ అధ్యక్షులు**
- **వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టిన ముస్లింలు**




**అశ్వారావుపేట, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని , ఈ బిల్లు వల్ల మైనారిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతారని అశ్వారావుపేట మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు షేక్. వలీపాషా అన్నారు. శుక్రవారం వక్ఫ్ బోర్డు బిల్లు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన వీధులలో నిరసన ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వలీపాషా మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులో ఇతర మతస్తులను నియమించటం ఎంతవరకు సమంజసమో వారే ఆలోచించాలన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులకు విరుద్ధంగా రూపొందించిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని బేషరతుగా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సిందే అన్నారు. సవరణలు ముస్లింలకు మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించి కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నజీర్, అలీమ్, పాషా,ఆసిఫ్,జాకీర్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రం అందజేత

- **నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలి**
- **జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ఐఆర్& పిఎం కవితా నాయుడు**



**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా లోని ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుని కుమారుని కి కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం & వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వును అందజేశారు. ఈ సందర్భముగా కవితా నాయుడు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సి&ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా శుక్రవారం సిహెచ్.పృథ్వీ రాజ్ కు నియామక పత్రం అందచేశామని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విద్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ.... కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి&ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లు కి , ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం & వెల్ఫేర్ కవితా నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం & వెల్ఫేర్ కవితా నాయుడుతో పాటు ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటినయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టెంట్ శ్యామ్ కిరణ్ పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబంపై బీజేపీ కక్ష సాధింపు చర్యలు

- ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య




**భద్రాచలం , ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు , ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు . శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురిచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు . కేంద్రప్రభుత్వ తీరును మార్చుకోవాలని అన్నారు . బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ రాడటాన్ని తట్టుకోలేని మోదీ, అమిత్ షాలు కలిసి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని ఈడీ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తే వచ్చే రోజుల్లో బీజేపీకి ప్రజలు గుణ పాఠం చెప్తారని అన్నారు. నేటి నుంచి భద్రాచలం నియోజకవర్గం లో ఏఐ సీసీ నిర్దేశించిన జై బాపు జై భీమ్ జై స మెధాన్ కార్యక్రమం ఉదయం 9 గం టలకు భద్రాచలం పాత మార్కెట్ కూ డలి వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుండి భద్రాచలం అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చితిరేలా రవికుమార్ ,తుమ్మల వెంకటేశ్వరరావు , చితిరేలా సుధీర్ , షేక్ అలీమ్ , కాపుల యేసు , సరిత , జయమ్మ శీలం రామ్మోహన్ రెడ్డి , ఎడారి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలవాగును మినీ రిజర్వాయర్ గా తీర్చిదిద్దాలి

- 1405 ఎకరాల్లో 11 గ్రామాల రైతులకు లబ్ధిచే కూరుతుంది
- ఎమ్మెల్యే పాయంకు కాంగ్రెస్ నేతలు,రైతుల వినతి



బూర్గంపహాడ్, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి : బూర్గంపహాడ్ మండల పరిధిలోని టేకులచెరువు సమీపంలో దోమల వాగును మినీ రిజర్వాయర్ గా తీర్చిదిద్దాలని స్థానిక కాంగ్రెస్ నేతలు,రైతులు అన్నారు. రిజర్వాయర్ గా తీర్చి దిద్దుతే మండలంలోని టేకులచెరువు, లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపాడు, మోరంపల్లిబంజర్, అంజనాపురం, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ పరిధిలోని 1405 ఎకరాల్లో 11 గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును స్థానిక కాంగ్రెస్ నేతలు, రైతులు మణుగూరులోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దోమలవాగు చెరువుకు పై భాగాన సీతారామ ప్రాజెక్టు కాలువ పోతుండటంతో దోమలవాగు చెరువును అనుసంధానం చేస్తే 1405 ఎకరాల ఆయకట్టు బాగుపడుతుందని, సీతారామ కాలువ లింక్ ను ఈ చెరువుకు అనుసంధానం చేయాలని తద్వారా రైతులకు అన్నివిధాలుగా లబ్ధి చేకూరుతుందని కోరారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని, అలాంటి రైతు సంక్షేమానికి తమ ప్ర భుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, రైతులకు మేలు చేసేందుకు త్వర లోనే దోమల వాగు వద్ద మినీ రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వ పెద్దలతో మా ట్లాడి రైతుల కోరికను నెరవేర్చేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ విష యంపై సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, నాయకులు బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, కైపు శ్రీనివా సరెడ్డి, భజన సతీష్, మందా నాగరాజు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, ఇంగువ రమేష్, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సర్పా వెంకటేశ్వర్లు, సపావత్ సీతారాం, తేజావత్ పున్న, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు దీవెనలు.. నిరుపేద కుటుంబాల్లో మెండుగా ఉండాలి

- అందరి కుటుంబాల్లో వెలుగు నింపేందుకే 46 రోజుల ఉపవాస దీక్షలు
- నవతన్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు
- నిరుపేదలకు అన్నదానం



**కొత్తగూడెం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** ప్రపంచం మానవాళి మనుగడ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేస్తూ రక్త తర్పణం చేసిన మహాప్రభు ఏసుక్రీస్తు దీవెనలు అందరి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సహకరించాలని.. ప్రతి కుటుంబం సంపూర్ణ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రభువైన యేసు క్రీస్తు దీవెనలు ఆ కుటుంబంపై ఉండాలని కోరుకుంటూ తాను చేసిన 46 రోజుల ఉపవాస దీక్షలు గుడ్ ఫ్రైడే రోజు ముగిసాయని కొత్తగూడెం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన కొప్పరి నవతన్ తెలిపారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రైల్వే స్టేషన్ ప్రాంగణాలలో తన కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తును తలుచుకుంటూ గడిచిన 46 రోజుల ఉపవాస దీక్షలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని ఈ దీక్షల ఫలంగా ప్రతి నిరుపేద కుటుంబంలో లాభం సమకూరాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు మెండుగా ఉండాలని ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను చేపట్టిన 46 రోజుల దీక్షలకు తన కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారం మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతన్ కుటుంబ సభ్యులు ప్రియాంక, ప్రియా, చిన్ని , శరోణిక యువన్ జున్ను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**టేకులపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** మండలంలోని ముత్యాలంపాడు సిఎస్ఐ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. సిఎస్ఐ చర్చి పాస్టర్ మోషే ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఏసు కీర్తనలను ఆలాపించారు. చర్చిలో పిల్లలు గ్రామస్తులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న డిసిహెచ్ఎస్ డాక్టర్. రవిబాబు



**చుంచుపల్లి, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** వివిధ రంగాల్లో రాణిస్తూ ప్రజాసేవ చేస్తూ పేదవారి అభ్యున్నతికి పాటుపడుతున్న వారికి ప్రతి ఏటా ఇచ్చే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు భద్రాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ గుగులోతు రవిబాబుకి రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డి , మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, దైవజ్ఞ శర్మ, తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మారుమూల ప్రాంతాల నుండి అత్యవసర సేవలకై ఖమ్మం, వరంగల్ కి వైద్య సేవలు కోసం వెళ్లే పరిస్థితి నుడి స్థానికంగానే జిల్లా లోనే అన్ని రకాల స్పెషాలిటీ సేవలు, 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు, మెటర్నరీ సేవలు , కంటి ఆపరేషన్స్, ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ లాంటి అత్యాధునిక సేవలు, జిల్లా నలుదిక్కుల డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర రవిబాబు పోషించారు. 2018 లో సర్వీస్ లో ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు చేసి అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు , ప్రస్తుత ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా , టి వి వి పి కమిషనర్ అజయ్ కుమార్ ల ప్రశంసలు పొందారు . గత ఆరు సంవత్సరాలుగా ప్రతి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా , ఉత్తమ అధికారిగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణం లో ఫస్ట్ వేవ్, సెకండ్ వేవ్ లో సైతం ముందుండి జిల్లా యంత్రాంగాన్ని నడిపి, వేల ప్రాణాలు కాపాడి జిల్లా ప్రజల మన్ననలు పొందారు. రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మమైన ఈ అవార్డును అందుకున్నందుకు జిల్లా ప్రముఖులు, జిల్లా వైద్య సిబ్బంది డాక్టర్ రవిబాబుని అభినందించారు.

## వక్ఫ్ బిల్లు కి వ్యతిరేకంగా ముస్లింల నిరసన ర్యాలీ



**టేకులపల్లి,ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకం గా చేసిన బిల్లుకు నిరసనగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. టేకులపల్లి మండల ముస్లింల ఆధ్వర్యంలో టేకులపల్లి మసీదులో నమాజ్ అనంతరం ముస్లింలు అందరూ మసీదు నుంచి టేకులపల్లి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డుని , వక్ఫ్ బోర్డు ఆస్తులు రక్షించాలని వారు కోరారు. అలాగే రాజ్యాంగాన్ని కాపాడాలని ముస్లింలు కోరుతున్నారు. వక్ఫ్ బోర్డులో సవరణలు సరైనది కాదని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సదర్ హనీఫ్ , సుభాన్ అలీ, అహ్మద్ మౌలానా, హఫీజ్ అబ్దుల్ అజీమ్, మౌలానా, ఖాజా, నయీమ్, రఫీ, హాజీ , ఆరిఫ్, రహమతుల్లా, షకీల్, పాషా, రియాజ్ తదితర ముస్లింలు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే





**టేకులపల్లి, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి :** మండలంలో ని సులానగర్ ఆర్.సి. ఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరిశుద్ధ సిలువ మార్గం 14స్థలాలలో యేసుక్రీస్తు వేశాధారణలతో యువ కులు కీర్తనలు ఆలపిస్తూ ఊరేగింపుగా సులనగర్ గ్రామంలో అంతట ప్రద ర్శించారు. అనంతరం ఆర్సిఎం చర్చి ఫాదర్ మార్నెని అర్లయ్య చర్చిలో ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుడు గురించి ఫాదర్ వాక్యాలను బోధిస్తూ ప్రభువు చెప్పినట్టుగా మనకు మనం తగ్గించుకుంటామో వారి జీవితాలు బాగుపడతాయని, మనిషి మానవాళి పాప పరిహారార్థమై ఏసు ప్రభు శిలువ మీద మరణించారని ఏసు క్రీసు త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ వాక్య సందేశాన్ని ఇచ్చారు. 40 రోజులు ఉపవాసం ఉన్న సోదరీ సోదరీ మణులకు ఈరోజు దీక్షను విరమింప చేశారు. ఈకార్యక్రమంలో కోయగుడేం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడుక్రాస్ రోడు, సులానగర్ అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## కేంద్రం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లు రద్దుచేయాలి

- మైనార్టీలు నిర్వహించిన ర్యాలీకి సీపీఎం సంపూర్ణ మద్దతు




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** ముస్లీం మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా కేంద్రం సవరించిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దుచేయాలని కోరుతూ భద్రాచలం నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీలు శుక్రవారం నిర్వహించిన ప్రదర్శనలో ఆయన పాల్గొని న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లీం మైనార్టీల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేలా కేంద్రంలో బీజేపీ విధానం ఉందని మండిపడ్డారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని, గత చట్టంలో ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్ (మత ధార్మిక, సేవా కార్యక్రమాల కోసం దానం చేయడం) చేసే అవకాశం ఉండేదని, సవరించిన చట్టం ప్రకారం ఎవరైనా తన ఆస్తిని వక్ఫ్ చేయాలంటే ఐదేళ్ల ఇస్లాంను ఆచరించాలనే షరతు పెట్టారని, ముస్లీమేతరులు ఎవరైనా తమ ఆస్తిని దర్గాలకు, మసీదులకు తదితర సేవా కార్యక్రమాల కోసం దానం చేయాలంటే ముందు ఇస్లాం మతంలోకి మారాలని ఇలాంటి తదితర షరతులు పెట్టడం సమంజసంకాదన్నారు. తొలుత పట్టణంలో నిర్వహించిన మైనార్టీ ముస్లీంల ప్రదర్శనలో సీపీఎం నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఫిరోజ్, సంద్ర భూపేంద్ర, పెద్దసంఖ్యలో ముస్లీం మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరం

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** పేదరికంలో తమ ఆడపిల్లలకు వివాహం చేయలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు, ఆ ఇంటి ఆడపడుచులకు ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరంలాంటిదని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం క్రింద మంజూరైన 46 చెక్కులను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుచేసిన షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మెరుగుపర్చి అమలుచేయడం అభినందనీయమన్నారు. పేద కుటుంబాలు, ప్రధానంగా మహిళల ఆర్ధిక అవసరాలు గుర్తించి ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని, ఆరు గ్యారెంటి పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, అతిత్వరలో పూర్తిస్థాయిలో ఈ పథకాలన్నీ అమల్లోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదకుటుంబా లకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శ ఎస్.కె సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కనగాల అనంతరాములు, నూకల రంగారావు, బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, మనేం వెంకన్న, వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ, జకరయ్య, బిక్కులాల్, కొంగర అప్పారావు, వల్లపు యాకయ్య, బానోత్ రంజిత్, మాడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి ఆదినారాయణ, దుర్గా మహేష్, రాము, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంస్కృతి హక్కులను హరించే...
# వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

- అహలె సున్నత్వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో
- రాష్ట్ర ముఖ్యమంత్రి కి 10. వేల పోస్ట్ కార్డు ఉద్యమం



**కొత్తగూడెం, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ముస్లింల మనుగడను దెబ్బతీస్తూ తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అహలే సున్నత్వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సుప్రభాత సెంటర్లో ఉన్న మసీద్ ఆవరణంలో ముస్లింలు 10000 పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. సందర్భంగా అహ్లే సున్నత్వలు జమాత్ మసీద్ చైర్మన్ ఎంఎ రజాక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఈ చట్టాన్ని అమలు చేయకుండా నిలువరింప చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముస్లిం సోదరులు సుమారు పదివేల పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమాన్ని చేపట్టారు. ముస్లింల సంస్కృతి సాంప్రదాయాలను హరించే విధంగా హక్కులను పరిరక్షించే స్థానంలో వాటిని హరించగల ప్రమాదం ఉందని మత సామరాస్యాన్ని కాపాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అహలె సునత్తల్ జమాత్ మసీద్ అధ్యక్షులు ఎస్. కె అబ్దుల్ కరీం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కె అన్వర్ పాషా, న్యాయవాది సాదిక్ పాషా, గౌస్ మోహిద్దీన్, ఇస్మాయిల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు సమస్త మానవాళికి దిక్సూచి

- భక్తిశ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలు





**బూర్గంపహాడ్, ఏప్రిల్18, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మోరంపల్లి బంజర, పినపాక పట్టి నగర్, ముసలమడుగు, కృష్ణ సాగర్ తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను వివరించారు. సమస్త మానవాలి ప్రభువు లోకానికి పంచిన ప్రేమ,కరుణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు సిలువను మోస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన క్రైస్తవ ఆరాధకులు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## వైభవముగా పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకము





**పాల్వంచ (రూరల్), ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలంలో వెలిసినటువంటి కనకదుర్గ దేవస్థానములో కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి మేళతాళాలతో పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్ధప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**టేకులపల్లి, ఏప్రిల్19, ప్రజాజ్యోతి :** మండలం పాత తడికలపూడి గ్రామం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. మండల నాయకులు ఈది గణేష్, శంకర్, మంగీలాల్, బానోత్ రవి, జారె వెంకన్న, నరేందర్, రాజేష్, అనిల్, రాము, రామనాధం, బుచ్చిరాములు, లక్ష్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**టేకులపల్లి, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి:** మండలంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను శుక్రవారం టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సులానగర్ గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇసుక ట్రాక్టర్లు అదే మార్గంలో వస్తున్న వాటిని ఆపి వాటి అనుమతి పత్రాలను అడగగా వారి వద్ద ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని తెలుసుకొని వాటిని స్వాధీన పరుచుకొని, పోలీస్ స్టేషన్ తరలించి వాటిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమం గా కిన్నెరసాని, ముర్రేడువాగు మరి చుట్టుపక్కల ఉన్నటువంటి వాగులలో వచ్చి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రాజేందర్ హెచ్చరించారు.

## ఖాజా గౌస్ కు ఘన సన్మానం



**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో - ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను శుక్రవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఖాజా గౌస్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగ పితామహుడు డా. బిఆర్. అంబేద్కర్ సాహెబ్ రచించిన రాజ్యాంగం నుండి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ బడుగు బలహీన వర్గాలకు లాభం చేకూరేలాగా కృషి చేస్తామన్నారు. బలహీన వర్గాలను బలోపేతం చేసి సమాజంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఎస్సీ మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు చదలవాడ సూరి, మనం విలేకరి కొండ జంపన్న, మాదిగ జేఏసీ నాయకులు బొట్ల శ్రీను, అశోక్, లడ్డు, కిషోర్, వినీత్, పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్థిక తోడ్పాటు హర్షణీయం









- సిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునసమీక్షించాలి
- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 256 మందికి లబ్దిదారులకు

రూ.1.56కోట్ల విలువ చేసే చెక్కులు పంపిణీ

**కొత్తగూడెం , ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యంచేయించుకొని ఆర్థికంగా నష్ట పోయిన పేదలకు అదేవిధంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వా రా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి–షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి–షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్ధక సాయం పొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జలగం పేరే ఓ బ్రాండ్

- పనిచేసే నాయకుడికి ...పదవితో పనిలేదు
- జలగం సేవలు.... నిరంతరం
- ఘనంగా జలగం వెంకట్రావు జన్మదిన వేడుకలు






**అశ్వారావుపేట, ఏప్రిల్18, ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలగం వెంకట్రావు పేరే ఓ బ్రాండ్ అని , ప్రజలకు ఆయన చేసిన సేవలు నిరంతరంగా ఉపయోగపడుతున్నాయని, అభివృద్ధి చేయడంలో జలగం ప్రత్యేకమని నిరంతరం జలగం కుటుంబ సేవలు ప్రజలకు చేరుతూనే ఉంటాయని జలగం యువసేన నాయకులు చిక్కం గోపాలకృష్ణ అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు జలగం వెంకట్రావు జన్మదినం సందర్భంగా జలగం యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అమ్మ సేవాసదనంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి అక్కడే జలగం అభిమానులు, బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి, కొత్తగూడెం నియోజకవర్గాలకు శాసనసభ్యులుగా పనిచేసిన జలగం వెంకట్రావు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి అభివృద్ధి ఫలాలు అందించారని ఇప్పుడు అవి ప్రజలకు అందుతున్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికీ మారుమూల పల్లెల్లో సైతం ఆపద వస్తే ఆదుకునే వ్యక్తిత్వం జలగం కుటుంబనిదని ఎప్పటికీ నిరంతరంగా జలగం సేవలు ప్రజలకు అందుతూనే ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి మోహన్ రావు, ఫకీర్, నాయుడు శ్రీను, మూర్తి, రాజు సాత్విక్ , భార్గవ్, బిజెపి సీనియర్ నాయకులు మెట్ట వెంకటేష్, ఎస్విటి కొండ రాయుడు ఆంజనేయులు పమిడి లక్ష్మణరావు, పలువురు జలగం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన గుమ్మడి



**ఇల్లందు, ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కలిశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు ఇవ్వాలని, ఇల్లందు అఖిలపక్ష నేతలు అధికారులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి తమను కూడా ఆహ్వానిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని శంకర్ రావు, బండారు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.